విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

19-1-2026


వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 139

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ధర్మమే ప్రపంచాన్ని నడిపించే శక్తి

- దేశం విశ్వగురువుగా ఎదగాలంటే ధర్మ మార్గమే ఆధారం
- ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- పూర్వీకుల నుంచి లభించిన ఆధ్యాత్మిక వారసత్వం
- విశ్వగురువుగా భారతదేశ పాత్ర
- ధర్మమే జీవన ప్రయాణానికి వాహనం

2లో

## గ్రీన్‌లాండ్ అంశంలో వెనక్కి తగ్గేది లేదు

- ట్రంప్ టారిఫ్ బెదిరింపులకు మెక్రాన్ ఘాటు సమాధానం
- టారిఫ్ బెదిరింపులు అంగీకారయోగ్యం కావు
- యూరప్ దేశాల ఏకతాటిపై స్పందన
- ఐరాస చార్టర్ ఆధారంగానే ఫ్రాన్స్ విదేశాంగ విధానం
- గ్రీన్‌లాండ్ సైనిక విన్యాసాల్లో పాల్గొనడంపై స్పష్టత

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్ అంశంపై చేసిన టారిఫ్ బెదిరింపులకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఘాటుగా స్పందిస్తూ, ఎలాంటి బెదిరింపులు, ఒత్తిళ్లు తమను వెనక్కి తగ్గించలేవని స్పష్టంగా ప్రకటించారు.





## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేయండి

బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్‌ను ఆదరించండి

బెంగాల్ ప్రజలకు మోదీ పిలుపు



# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు నెరవేరుస్తున్నాం

- ఆర్థిక ఒత్తిడిలోనూ సంక్షేమమే లక్ష్యం
- 'సూపర్ సిక్స్ నుండి 'సూపర్ హిట్ల వరకు
- ఉపాధి, డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ వేగవంతం
- లక్షల గృహ ప్రవేశాలు.. ఉగాదికి కొత్త లక్ష్యాలు

ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో తమ ప్రభుత్వం రాజీ పడబోదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం

# మా ప్రభుత్వంలో అవకతవకలకు తావులేదు!

- బొగ్గు మాయమైందని ప్రచారం చేస్తున్నారు..
- సింగరేణిలో బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నాయి
- మా ప్రభుత్వంలో అలాంటి అవకతవకలకు తావుండదు
- మా మంత్రులపై తప్పుడు ప్రచారం చేసి బద్నామ్ చేయకండి



తప్పుడు వార్తా కథనాలతో తమ ప్రభుత్వాన్ని, మంత్రులను బద్నాం చేయవద్దని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మీడియాను కోరారు. ఓ వార్తా పత్రికలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై వచ్చిన కథనంపై స్పందించిన సీఎం, తమ రెండేళ్ల పాలనలో ఎలాంటి అవినీతికి లేదా అవకతవకలకు ఆస్కారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. సింగరేణిలో బొగ్గు స్కామ్, టెండర్లలో కుంభకోణాలు జరిగాయంటూ కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. క్యాబినెట్ మంత్రులపై వార్తలు ప్రచురించే ముందు తన వివరణ తీసుకోవాలని మీడియాకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అంటేనే పారదర్శకత అని, అలాంటి ప్రభుత్వంలో అవినీతికి చోటుండదని స్పష్టం చేశారు. సింగరేణి కోల్ మైనింగ్ టెండర్ అనుభవం ఉన్న కంపెనీకే కేటాయిస్తామని, ఆ ప్రక్రియలో అణాపైసా

మిగతా 2లో



## ఆ పత్రికలో అడ్డగోలు రాతలు

- ఆయన మీద కోపాన్ని నాపై చూపిస్తున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తెలంగాణ ఆస్తులు, ప్రజల ఆత్మను కాపాడటమే నా లక్ష్యం
- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లపై కట్టుకథలు
- రాజకీయ ఉద్దేశంతోనే నా పేరును లాగుతున్నారు
- వ్యక్తిత్వ హననానికి నేను భయపడను
- ప్రజాసేవే నా రాజకీయ ధ్యేయం

2లో

ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బీఆర్ఎస్ జెండా గద్దెలపై వ్యాఖ్యలపై ఆగ్రహం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యాఖ్యలు
- సీఎంపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి డిమాండ్
- ప్రజావ్యతిరేక పాలనతో మతిభ్రమించిన సీఎం
- పాత బాస్ ఆదేశాలతో రేవంత్ రాజకీయాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను కూల్చాలంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, అదే సమయంలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని కేటీఆర్ మండిపడ్డారు. "మీరు ముఖ్యమంత్రివా



2లో



## తాతయ్య మీ జన్మ ధన్యం: ఎన్టీఆర్‌కు మంత్రి లోకేశ్ ఘన నివాళి

- దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి నారా లోకేశ్
- తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం ఎన్టీఆర్ అని కొనియాడిన మంత్రి
- పాత్రల ఫోటోలకు పూజలందడం

### ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

లేక ముఠా నాయకుడివా?" అంటూ సూటిగా ప్రశ్నిస్తూ, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన హోదాను తానే దిగజార్చుకున్నారని విమర్శించారు. రాజకీయ విభేదాలు ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరచాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, బలవంతం, ధ్వంసం, హింసకు ప్రేరేపించేలా మాట్లాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న ఆదరణను చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కూడా కాకముందే పూర్తిగా విఫలమైందని, ప్రజావ్యతిరేక విధానాలతో తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేని పరిస్థితిలో సీఎం దృష్టి మళ్లించి ప్రతిపక్షంపై దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి మతిభ్రమించినట్లుగా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో ఒక చిన్న పోస్టు పెట్టినా కేసులు నమోదు చేసి అరెస్టులు చేసే పోలీసు శాఖ, నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమైతే సీఎం అయినా సరే చట్టానికి అతీతుడు కాదని స్పష్టం చేస్తూ, ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి సీఎం రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నీటి విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. నేటి వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి నిజస్వరూపం పూర్తిగా బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దానినుంచి బయటపడేందుకు రేవంత్ ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని తెలంగాణపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఇలాంటి రాజకీయాల్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ అంగీకరించదని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, శాంతిభద్రతలను దెబ్బతీసే వ్యాఖ్యలను సీఎం వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే బీఆర్ఎస్ తరపున రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ధర్మమే ప్రపంచాన్ని నడిపించే శక్తి

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశం విశ్వగురువుగా ఎదగాలంటే ధర్మాన్ని ఆశ్రయించడమే ఏకైక మార్గమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ముంబైలో నిర్వహించిన 'విహార్ సేవక్ ఉర్జా మిలన్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఆయన, ధర్మం అనే సూత్రమే ప్రపంచాన్ని నడిపిస్తున్న మూలశక్తి అని వ్యాఖ్యానించారు. వ్యక్తి జీవితం నుంచి సమాజ వ్యవస్థ వరకు, దేశ భవిష్యత్తు నుంచి ప్రపంచ శాంతి వరకు ప్రతి అంశం ధర్మంపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వారసత్వం మనకు పూర్వీకుల నుంచి లభించిందని, తరతరాలుగా భారత సమాజం దానిని కాపాడుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మతాన్ని ఆచరిస్తూ సత్యానికి కట్టుబడి జీవించే సాధువులు, మహానుభావుల సూచనలను భారతదేశం ఎప్పటికీ గౌరవిస్తూ వచ్చిందని, అదే దేశ బలానికి మూలమని మోహన్ భగవత్ అన్నారు. ప్రపంచం నేడు అనేక సంక్షోభాలు, అస్థిరత, హింసతో బాధపడుతుండగా, వాటికి శాశ్వత పరిష్కారం చూపగల శక్తి భారతీయ ఆధ్యాత్మిక దృక్పథానికే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశం తన మూలమైన ధర్మాన్ని మరింత బలంగా ఆచరించినప్పుడే విశ్వగురువుగా ఎదగగలదని, మన ఆధ్యాత్మిక పరిజ్ఞానం ప్రపంచానికి అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు దేశ ప్రజలందరినీ ధర్మం అనే చోదక శక్తి నడిపిస్తోందని, ధర్మాన్ని ఒక వాహనంలా భావించి ఆ మార్గంలో ప్రయాణిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. ధర్మం మనిషికి నైతికతనే కాదు, బాధ్యత, సమతుల్యత, పరస్పర గౌరవాన్ని కూడా నేర్పిస్తుందని అన్నారు. ధర్మబద్ధమైన జీవనం వల్లే వ్యక్తి శాంతిగా ఉంటాడని, సమాజం సుస్థిరంగా ముందుకు సాగుతుందని వివరించారు. ఏ జీవి కూడా ధర్మానికి అతీతంగా మనుగడ సాగించలేదని, ప్రకృతి నుంచి మనిషి వరకు ప్రతిదీ ఒక నియమబద్ధమైన ధర్మ వ్యవస్థలోనే పనిచేస్తోందని పేర్కొన్నారు. ధర్మాన్ని విస్మరించడం అంటే జీవన సూత్రాలను విస్మరించినట్లేనని హెచ్చరించారు. దేశం, సమాజం, వ్యక్తి---ఈ మూడు స్థాయిల్లోనూ ధర్మాన్ని కేంద్రంగా పెట్టుకుని ఆలోచించి, ఆచరించినప్పుడే భారతదేశం విశ్వగురువుగా ఎదిగే లక్ష్యాన్ని సాధించగలదని మోహన్ భగవత్ తన ప్రసంగంలో పునరుద్ఘాటించారు.

## తాతయ్యా మీ జన్మ ధన్యం: ఎన్టీఆర్‌కు మంత్రి లోకేశ్ ఘన నివాళి

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఘన నివాళులు అర్పించారు. తన తాతయ్యను స్మరించుకుంటూ ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకమని, ఆయనో మహానాయకుడని కొనియాడారు. "తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లలో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్ గారికి మాత్రమే దక్కిన అరుదైన వరం" అని పేర్కొన్నారు. నటుడిగా, నాయకుడిగా ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. "మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా, తెలుగువారి హృదయాల్లో సజీవంగా ఉన్న తాతయ్యా.. మీ జన్మ ధన్యమయ్యా!" అంటూ లోకేశ్ తన సందేశాన్ని ముగించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లోని అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నాయి.

# ఆ పత్రికలో అడ్డగోలు రాతలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు, వనరులు, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యక్తిగత వ్యాపారాలను విస్తరించుకునేందుకో తాను రాజకీయాల్లోకి రాలేదని, పూర్తిగా ప్రజాసేవ కోసమే రాజకీయ జీవితం ప్రారంభించానని ఆయన వెల్లడించారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రిక అడ్డగోలు రాతలు రాసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన భట్టి విక్రమార్క, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కావాలనే కట్టుకథలు అల్లి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరిగిందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి సంస్థే స్వయంగా టెండర్లు పిలిచిందని, అందులో మంత్రుల జోక్యం లేదని స్పష్టంగా తెలిపారు. టెండర్ల విషయంలో తన పాత్రను వక్రీకరిస్తూ, ఉద్దేశపూర్వకంగా తన పేరును లాగడం సరికాదని ఆయన మండిపడ్డారు. క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లో గనులు ఉన్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి అని, ఇది కేవలం సింగరేణిలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అనేక సంస్థల్లో అమలులో ఉన్న సాధారణ విధానమని వివరించారు. ఓ పత్రిక కావాలనే కట్టు కథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనాలు రాసిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. వాస్తవాలకు పూర్తిగా భిన్నంగా, రాజకీయ ఉద్దేశంతో ఈ కథనాలు రూపొందించారని అన్నారు. తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడినని, ఆయనపై ఉన్న కోపాన్ని ఇప్పుడు తన మీద చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఒకరి మీద వ్యక్తిగత కక్షతో ప్రభుత్వ నిర్ణయాలను, ప్రజా ప్రయోజనాలను వక్రీకరించడం అత్యంత బాధాకరమని భట్టి విక్రమార్క అన్నారు. ఆ కథనం వెనక ఉన్న రాజకీయ ఉద్దేశం పూర్తిగా తెలిసిన తర్వాత పూర్తి వివరాలను ప్రజల ముందుంచుతానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆస్తులు, వనరులు కొందరు గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల చేతుల్లో పడకుండా కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. సింగరేణి ప్రజల ఆస్తి అని, బొగ్గు గనులు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకలని అన్నారు. అలాంటి సంస్థను బద్నాం చేసేలా, ప్రజల్లో అనుమానాలు కలిగించేలా తప్పుడు కథనాలు రాయడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రజా ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి ఒత్తిళ్లకు లోబడి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. తనను భయపెట్టేందుకు లేదా ఒత్తిడికి గురిచేయడానికి ఇలాంటి కథనాలు రాసినా, తాను వెనక్కి తగ్గే వ్యక్తిని కాదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజల కోసం నిలబడిన నాయకుడిగా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటానని అన్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించాలనే ఉద్దేశంతో, ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా కథనాలు రాయడం మీడియా బాధ్యతకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో మీడియాకు కీలక పాత్ర ఉన్నప్పటికీ, అదే సమయంలో బాధ్యతాయుతమైన జర్నలిజం అవసరమని సూచించారు. ఓ ఛానల్ కథనంలో కూడా తన పేరును అనవసరంగా లాగి, టెండర్లతో తనను ముడిపెట్టే ప్రయత్నం చేశారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థేనని, మంత్రి కాదని మరోసారి స్పష్టం చేశారు. మీడియా సంస్థల మధ్య ఉన్న విభేదాలు లేదా పోటీ అంశాల్లోకి ప్రజా ప్రతినిధులను లాగడం తగదని అన్నారు. వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లకుండా, వాస్తవాల ఆధారంగా మాత్రమే కథనాలు రాయాలని మీడియాకు సూచించారు. ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. పదవులు, అధికారాలు తనకు లక్ష్యం కాదని, ప్రజలకు న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి, వాటిని పేదలకు సమానంగా పంచడమే తమ ప్రభుత్వ విధానమని చెప్పారు. సింగరేణి వంటి సంస్థలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనవని, వాటి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వ్యాఖ్యానించారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలియకుండా చేయడానికి కావాలనే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆరోపించారు.

## మా ప్రభుత్వంలో అవకతవకలకు తావులేదు!



(మొదటి పేజీ తరువాయి)

అవినీతి కూడా జరగదని తేల్చిచెప్పారు. సోషల్ మీడియా ద్వారా కూడా తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని, ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మంత్రులపై తప్పుడు వార్తలు వస్తే అది తన గౌరవంపై దాడిగా భావిస్తానని, మంత్రులంతా సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా ఏదులాపూర్ మున్సిపాలిటీలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం, అంతకుముందు రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా భద్రాచలానికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో భద్రాచలంలో భూసేకరణ జరుగుతోందని, అయోధ్యను తలపించేలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, 2023 నుంచి 2034 వరకు రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి ఎలాంటి ప్రాతినిధ్యం లేదని వ్యాఖ్యానించారు. పేదలకు ఇళ్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేస్తూ, అధికారంలోకి వచ్చాక 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు రావాలంటే ఇబ్బందులు ఎదురయ్యేవని, ఇప్పుడు లక్షలాది కార్డులను పేదలకు అందించామని చెప్పారు. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే జారీ చేస్తామని హామీ ఇచ్చారు. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను అమలు చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రూ.2 బియ్యంతో పేదోడికి అన్నం పెట్టారని గుర్తుచేస్తూ, అదే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తోందన్నారు. కేసీఆర్ టీడీపీపై కక్షగట్టి ఆ పార్టీని దెబ్బతీశారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే ఎన్టీఆర్‌కు ఘన నివాళి అని వ్యాఖ్యానించారు. రైతులకు 9 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదేనని గుర్తుచేస్తూ, ప్రస్తుతం పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మొత్తంగా తప్పుడు ప్రచారాలకు తావులేని పారదర్శక పాలన కొనసాగి స్తున్నామని, అసత్య వార్తలతో ప్రభుత్వాన్ని, మంత్రులను బద్నాం చేయవద్దని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో తాము ప్రకటించిన 'సూపర్ సిక్స' హామీలు ఇప్పుడు 'సూపర్ హిట్ట' అయ్యాయని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ (దీపం-2), అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాలను ఎంతో సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ క్రమంలోనే సామాజిక భద్రతా పెన్షన్లను గణనీయంగా పెంచి పేదలకు అండగా నిలిచామని పునరుద్ఘాటించారు. ఉద్యోగ కల్పన విషయంలో కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఎన్నో న్యాయపరమైన అడ్డంకులు , రాజకీయ కుట్రలు ఎదురైనప్పటికీ మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను కూడా వేగవంతం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. అలాగే గృహ నిర్మాణ రంగంలో తమ ప్రభుత్వం సృష్టించిన రికార్డును ప్రస్తావిస్తూ, ఇటీవలే మూడు లక్షల మందికి సామూహిక గృహ ప్రవేశాలు చేయించామని, రాబోయే ఉగాది నాటికి మరో ఐదు లక్షల మందికి సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వచ్చే మూడున్నర ఏళ్ల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తమ అంతిమ లక్ష్యమని చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు.

## గ్రీన్‌లాండ్ అంశంలో వెనక్కి తగ్గేది లేదు

గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ టారిఫ్‌ల పేరుతో యూరోప్ దేశాలపై ఒత్తిడి తెస్తానని హెచ్చరించడం పూర్తిగా అంగీకరించలేనిదని మెక్రాన్ పేర్కొన్నారు. ఎక్స్ (ఆ) వేదికగా చేసిన తన పోస్టులో, "అది ఉక్రెయిన్ అయినా, గ్రీన్‌లాండ్ అయినా లేదా ప్రపంచంలోని మరే ప్రాంతమైనా సరే ఎలాంటి బెదిరింపులు మమ్మల్ని ప్రభావితం చేయలేవు. ఈ తరహా ఒత్తిళ్లకు మేం ఎప్పటికీ లొంగం" అని ఆయన స్పష్టం చేశారు. టారిఫ్‌ల ద్వారా రాజకీయ ఒత్తిడి తేవడం సరైన మార్గం కాదని, అంతర్జాతీయ వ్యవహారాల్లో అలాంటి విధానాలకు స్థానం లేదని మెక్రాన్ తేల్చిచెప్పారు. ట్రంప్ హెచ్చరికలు వాస్తవంగా అమలులోకి వస్తే, యూరోప్ దేశాలన్నీ కలిసికట్టుగా, సమన్వయంతో స్పందిస్తాయని ఆయన హెచ్చరించారు. యూరోపియన్ సార్వభౌమత్వాన్ని కాపాడటం తమ బాధ్యత అని పేర్కొన్న మెక్రాన్, ఈ విషయంలో ఫ్రాన్స్ ఒంటరిగా కాకుండా యూరప్ మొత్తం ఒకే స్వరంతో స్పందిస్తుందని అన్నారు. దేశాల సార్వభౌమత్వం, స్వాతంత్ర్యం ఫ్రాన్స్ విదేశాంగ విధానానికి మూలస్తంభాలని ఆయన గుర్తు చేశారు. అదే సూత్రాల ఆధారంగానే ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచామని, భవిష్యత్తులో కూడా ఆ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను గౌరవించడం ఫ్రాన్స్ విదేశాంగ విధానానికి కేంద్రబిందువని పేర్కొంటూ, యూరప్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా దేశాల స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం తమ నిర్ణయాలకు మార్గదర్శకమని మెక్రాన్ అన్నారు. శాంతి, భద్రత కోసం ఈ విలువలను కాపాడేందుకు 'కోలిషన్ ఆఫ్ ద విల్లింగ్'ను నిర్మించామని కూడా ఆయన గుర్తు చేశారు. గ్రీన్‌లాండ్‌లో డెన్మార్క్ నిర్వహించిన సైనిక విన్యాసాల్లో ఫ్రాన్స్ పాల్గొనడంపైనా మెక్రాన్ స్పందిస్తూ, ఆర్కిటిక్ ప్రాంత భద్రతతో పాటు యూరప్ సరిహద్దుల భద్రత అత్యంత కీలకమని చెప్పారు. అందుకే గ్రీన్‌లాండ్‌లో జరిగిన సైనిక వ్యాయామాల్లో పాల్గొనాలని నిర్ణయించామని, ఆ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థించుకుంటున్నామని తెలిపారు. మరోవైపు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. డెన్మార్క్‌తో పాటు ఇతర యూరోపియన్ దేశాలు గ్రీన్‌లాండ్‌ను అమెరికాకు విక్రయించేందుకు అంగీకరించకపోతే, 2026 ఫిబ్రవరి 1 నుంచి 10 శాతం టారిఫ్‌లు విధిస్తామని, జూన్ 1 నుంచి అవి 25 శాతానికి పెరుగుతాయని ట్రంప్ హెచ్చరించారు.

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేయండి

సింగూర్: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదార్లను కాపాడుతూ దేశ భద్రతతో ఆటలాడుతున్న తృణమూల్ కాంగ్రెస్ పార్?టకి బుద్ధి చెప్పాలని పశ్చిమబెంగాల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలంటే 'మహా జంగిల్‌రాజ్'ను అంతం చేయాల్సిందే. అభివృద్ధి కావాలన్నా, పెట్టుబడిదారులను ఆకర్షించాలన్నా తృణమూల్‌ను చిత్తుగా ఓడించాల్సిందే" అన్నారు. మోదీ ఆదివారం హుగ్లీ జిల్లాలోని సింగూర్‌లో పర్యటించారు. రూ.830 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మూడు వందేభారత్ రైళ్లకు పచ్చజెండా ఊపారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. రాబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మహా జంగిల్‌రాజ్‌కు, బీజేపీ సుపరిపాలనకు పోరు జరగనుందన్నారు. తప్పుడు డాక్యుమెంట్లతో స్థిరపడిన చొరబాటుదార్లను తాము అధికారంలోకి రాగానే వెనక్కి పంపిస్తామని పునరుద్ఘాటించారు. బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్‌ను ఆదరించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కలి?పస్తామన్నారు. "బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చొరబాట్లు విపరీతంగా పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో సరిహద్దుల్లో కంచె నిర్మాణం ఆగిపోయింది. చొరబాటుదార్లు ప్రభుత్వ సహకారంతో తప్పుడు పత్రాలు సృష్టించి, ఇక్కడే తిష్టవేస్తున్నారు. వారిని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం నిస్సిగ్గుగా కాపాడుతోంది. మేమొచ్చాక వారందరినీ ఏరేస్తాం. బెంగాలీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న అరాచక ప్రభుత్వాన్ని ప్రజలే శిక్షించాలి. అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకుంటున్న ప్రభుత్వాలను ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తున్నారు. దేశమంతటా ఈ ధోరణి కనిపిస్తోంది. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా నిలిపివేసిన ఆమ్ ఆద్మీ పార్టీ సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భారత్ పథకం బెంగాల్‌లో అమలు కావడం లేదు. పేద ప్రజలు నష్టపోతున్నారు. వారంతా తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించడం ఖాయం. మేము వచ్చాక ఆయుష్మాన్ భారత్ స్కీమ్ అమలు చేస్తాం. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో మాఫియా నాయకులు, సిండికేట్లు, నేరగాళ్లు చెలరేగిపోతున్నారు. ప్రజలను పీడిస్తున్నారు. ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు.

# మూసీ జల కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్




**భూదాన్ పోచంపల్లి, జనవరి 18(ప్రభాత సూర్య):** మూసీ జల కాలుష్యంను అరికట్టి మూసీ ఆయకట్టు ప్రాంతాన్నికి ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించి కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని మూసీ విషపు నీరు కమ్మేసిందని, ఏళ్ల తరబడి గత్యంతరం లేక ప్రజలు ఈ నీటిని వాడుతూ పంటలు పండిస్తున్నారని దానితో బువ్వ పెట్టే భూమే విషయమౌతుందని ఆవేదన చెందారు. మరో వైపు ప్రజారోగ్యము, పశు, మత్స్య సంపద, జీవజాలం యొక్క మనగడు ప్రశ్నార్ధంగా మారిందని తెలిపారు. మూసీ నీళ్లు కాలుష్యంతో అనేక రకాలైన జబ్బులు, చర్మవ్యాధులు, క్యాన్సర్ లాంటి రకరకాల రోగాల బారిన పడి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. 40 ఏళ్ల క్రితం తాగునీటి అవసరాలు తీర్చిన మూసీ నది ఇప్పుడెందుకు మురికి కోపంగా మారిందో పాలకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ? మూసీ పరివాహక ప్రాంతం వెంట 12 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయని ఆ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం, వ్యర్థపదార్థాలతో మూసీ కాలువ మురికి కూపంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని దీనిని నివారించవలసిన పాలకులు ఓట్ల రాజకీయం తప్ప ప్రజల ఆరోగ్యం పట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం మూసీ ప్రక్షాళనలకు, కాలుష్య నివారణకు తగు చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలను అందించాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ సమావేశానికి పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, అశోక్, బాత్క బిక్షపతి, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాద్రి పృథ్వీరాజ్

**పటాన్చెరు జనవరి 18ప్రభాత సూర్య** మండలం లోని తెలుగుజాతి గర్వకారణం, మహానాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణం గౌతమ్ నగర్ కాలనీ సీతారామయ్య కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన మాద్రి పృథ్వీరాజ్.ఈ కార్యక్రమం లో స్థానికులు ఎన్. టి. ఆర్. అభినందనులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయం పెట్టుబడి ఎల్లక అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి18:** గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో కాశవారి గూడెం కి చెందిన షేక్ లతీఫ్ వయసు 26.తండ్రి హుస్సేన్ వృత్తి.వ్యవసాయ కూలీ ఈ సంవత్సరం 6 ఎకరాల.భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట వేశాడు అందుకు పెట్టుబడి కోసం అప్పులు చేశాడు పంట సరిగా వెళ్లకపోవడం వల్ల అప్పులకు వడ్డీలు పెరిగి ఎలా తీర్చాలని బాధపడుతూ ఈ నెల 13/01/2026.న.ఇంటిదగ్గర గ్రీన్ టాప్ అనే పురుగుల మందు తాయగాడు.వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు 18/01/2026 నాడు.ఉదయం 2.12 నిమిషాలకు మరణించడం జరిగింది మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశాడు.

## "నియమ నిష్ఠలతో మాలధారణే భక్తి మార్గం" ముఖ్య అర్చకులు వసంతరావు





**సూర్యాపేట /ప్రభాత సూర్య:** పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి జ్యోతి నగర సంకీర్తన కార్యక్రమం భక్తిశ్రద్ధల తో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీలక్ష్మి తిరుపతమ్మ మాలధారణ స్వాములు, పెనుగంచిప్రోలు శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు మణిమేళ వసంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ, "నియమ నిష్ఠలతో మాలధారణ చేయడమే నిజమైన భక్తి మార్గం. సనాతన హిందూ ధర్మం తరతరాల వరకు నిలవాలంటే ఇలాంటి భక్తి, ధార్మిక కార్యక్రమాలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. స్వాములు దీక్షా నియమాలను కఠినంగా పాటిస్తూ సమాజానికి ధర్మబద్ధమైన మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పందిబోటి శ్రీను సీనియర్ గురుస్వామి, డాక్టర్ ధరావత్ రవీందర్, బిజ్జ గోపి గురుస్వాములు పాల్గొని భక్తులకు ధర్మోపదేశాలు అందించారు. జ్యోతి ప్రజ్వలనతో పాటు భజనలు, సంకీర్తనలు ఆలపించడంతో గ్రామమంతా "అమ్మా శరణం తిరుపతమ్మ శరణం -- స్వామి శరణం గోపయ్య శరణం" అనే నామస్మరణతో మార్మోగింది. భక్తిమయ వాతావరణంలో గ్రామం మొత్తం దైవకాంతితో వెలిగిపోయింది. అలాగే నామస్మరణ గ్రామ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని స్వాములు తెలిపారు. శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి కృపతో చీదెళ్ల గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి దేవాలయ చైర్మన్ రేనబోతు శ్రీనివాస్ రెడ్డి తంగెళ్ల గూడెం చెట్ల ముకుందాపురం చిన్న సీతారాం తాండా సర్పంచ్‌లు గ్రామ పెద్దలు యువత దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు టౌన్ క్రికెట్ టోర్నమెంట్ లో మునుగోడు విఐపి టీమ్ ఘన విజయం



రన్నర్ గా నిలిచిన ఏంసిసి జట్టు

మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్



**మునుగోడు జనవరి 18 (ప్రభాత సూర్య):** మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు టౌన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా కొనసాగాయి.ఆదివారం ఫైనల్ మ్యాచ్ మునుగోడు విఐపి జట్టు మునుగోడు ఏంసీసీ జట్ల మధ్యలో జరిగిన మ్యాచ్ లో మునుగోడు విఐపి జట్టు విన్నర్ గా నిలిచి మొదటి బహుమతి పొందారు. రన్నర్ గా ఏంసీసీ జట్టు నిలిచి రెండవ బహుమతి పొందారు టోర్నమెంట్ లో బ్యాటింగ్ మరియు బౌలింగ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందుకున్నారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని విజేతలకు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి స్పాన్సర్ లతో,వార్డు సభ్యులు పందుల రంజిత్ పందుల రాజేష్,లతో కలిసి అందజేశారు.ఆర్గనైజర్స్ పాలకూరి మహేష్, పాలకూరి సాయి లతో పాటు యువకులను సన్మానించారు..వార్డు సభ్యులు పందుల రంజిత్ ,క్రీడాకారులు పాల్గొన్నారు..

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ గారి 30వ వర్ధంతి. ఘనంగా నిర్వహించారు

### మర్రిగూడ మండల తె.దే.పా అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్



**మర్రిగూడ జనవరి 18 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి అంగరంగ వైభవంగా పూలమాలతో వర్ధంతిని చేసుకొని మర్రిగూడమండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, అనాథలకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు 1983లో పార్టీ స్థాపించి తాలుకాలు తీసివేసి మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సినిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు .రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ పోటీచేసి,జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తె.దే.పా.ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, మర్రిగూడ మండలబీసీ సెల్ అధ్యక్షులు కాసర్ల అంజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, తెలుగుదేశం పార్టీ వార్డ్ పార్టీ వార్డ్ మెంబర్ బర్రి గల గణేష్, టి.వెంకటేష్ ,కే రాములు ,నగేష్ , ఏర్పులశివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు నేతృత్వంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు కుందారపు యాదయ్య, వావిళ్ళపల్లి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వావిళ్ళ రేణుక సత్తయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం గౌడ్ , బొడ్డుపల్లి అంజయ్య , మోగుదాల రాములు గ్రామ శాఖ అధ్యక్షులు నీళ్ల జంగయ్య , బొల్లేపల్లి భగవంతు , అనుముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిటిఎన్ సేవా ట్రస్ట్ టీమ్ కీ టీ షర్ట్స్ స్పాన్సర్ గా నిలిచిన మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వెంకంభాయి తండ మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ పిటిఎన్ క్రికెట్ టీం కి టీషర్ట్స్ స్పాన్సర్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరి నరసింహ,మల్లారెడ్డిగూడెం సర్పంచ్ అన్నం మల్లేష్ , పిటిఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్, బీసీ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బోయ శ్రీరాములు, మల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ నారి ఎట్టయ్య,పానుగోతు సంతోష్ నాయక్ ,పొడుగు సందీప్, పి టి ఎన్ టీం ప్లేయర్స్ పాల్గొనడం జరిగింద్ని





బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ దంపతులు పరమర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**రాజాపేట, జనవరి 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ దంపతులు కు ఇటీవలే చేతికి కాలిన తీవ్ర గాయాలు కాగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు మాజీ ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య విరాళం






**తుర్కయంజాల్,జనవరి 18, ప్రభాత సూర్య:** కాంగ్రెస్ మిత్రపక్షమైన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ రోజు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఆదివారం తుర్కయంజాల్ డివిజన్ మరియు తొర్రూర్ డివిజన్‌ల నుంచి సీపీఐ రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. సభకు బయలుదేరిన ఆ బస్సును తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన మాజీ 22వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సభను విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అలాగే, ఈ సభ నిర్వహణకు సహకారంగా కొశికె ఐలయ్య 51,000/-లను సీపీఐ రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవ రెడ్డికి విరాళంగా అందజేశారు.

# నూతన ఎన్నికైన కురుమ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**హైదరాబాద్, జనవరి 18( ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కురుమ సర్పంచులను సన్మానించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం ,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్ ,హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. మొదట సర్పంచ్‌గా, తరువాత ఎమ్మెల్యేఅబశ్రీశ్రీగా ఎన్నికయ్యానందుకు తన కురుమ కులం గర్వంగా కారణమైందని చెప్పారు.“నేను కురుమ కులంలో పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. సర్పంచులు గ్రామాభివృద్ధి వైపు మొదటి మెట్టుగా నిలబడాలని,389బెల్0 ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని సూచించారు. ప్రతి పని గ్రామ ప్రజల జీవితాలను మార్చే విధంగా ఉండాలని, సామాజిక సేవను ప్రాధాన్యంగా తీసుకోవాలని అభ్యర్థించారు. భవిష్యత్తులో పదిమంది సభ్యులు అసెంబ్లీలో ఉండాలని, ఆరు మంది పార్లమెంట్లో ఉండాలన్నారు..ఈ పదవులు కేవలం గౌరవం మాత్రమే కాదు, బాధ్యతలను నిర్వహించడానికి ప్రధాన సాధనం అని అన్నారు. ఈ పదవులు గ్రామ అభివృద్ధి, ప్రజలకు సేవ చేయడంలో మద్దతుగా నిలుస్తాయని స్పష్టం చేశారు.. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ,నూతనంగా గెలిచిన సర్పంచులను శాలువలతో సత్కరించి, మెమోటోలను అందించారు.

# సంక్రాంతి పండగ ముగించుకొని తిరుగు ప్రయాణ రద్దీ దృష్ట్యా సమగ్ర ట్రాఫిక్ ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





**నల్గొండ ప్రభాత సూర్య:** నల్లగొండ జిల్లా పరిధిలో సంక్రాంతి పండగ ముగించుకుని ఆంధ్ర ప్రాంతం నుంచి హైదరాబాద్ దిశగా తిరుగు ప్రయాణాలు అధికంగా సాగుతున్న నేపథ్యంలో వాహనాల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ సమగ్ర చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ముఖ్య కూడళ్లలో 450 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టామని తెలిపారు. వాహన రద్దీని ఎప్పటికప్పుడు గమనించేందుకు డ్రోన్ల ద్వారా గాలిలో నుంచే నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తూ, రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైన చోట్ల వెంటనే ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు అధికంగా ప్రయాణించే నేషనల్ హైవేలు, టోల్ ప్లాజాలు, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉన్న సమయాల్లో వాహనాల గమనాన్ని సజావుగా కొనసాగించేందుకు అవసరమైతే మార్గమళ్లింపులు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా అవసరమున్న చోట్ల మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచామని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ప్రమాదకర ఓవర్‌టేకింగ్ వంటి వాటిపై కఠిన నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణ సమయంలో అలసటగా అనిపిస్తే సురక్షిత ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకోవాలని, నిరంతర డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ సమస్యలు లేదా అత్యవసర సహాయం అవసరమైనప్పుడు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 100 ను సంప్రదించాలని తెలిపారు. పండగ అనంతరం తిరుగు ప్రయాణాలు చేసే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పోలీస్ శాఖకు సహకరించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ విజ్ఞప్తి చేశారు.

# 231 మందుబాబులపై కేసు నమోదు...

## సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ & డ్రైవ్



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 187 ద్విచక్ర వాహనదారులు, 15 ఆటోలు, 29 కార్లు, వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే - 203 మంది ఎంజి/100 ఎంఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 16 మంది 201 ఎంజి/100 ఎంఎల్ నుంచి 300 ఎంజి/100ఎంఎల్ మధ్య, 12 మంది 301 ఎంజి/100 ఎంఎల్ నుంచి 550 ఎంజి/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (12.01.2026--17.01.2026)లో మొత్తం 45 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 05మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 40 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



# అమ్మవారి దయ, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి: కార్పొరేటర్ గంగాధర్

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయిదుర్గం లోనీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు.గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని అన్ని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు..ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# తప్పిన పెను ప్రమాదం..

### ఇళ్లపై 11 కెవి తెగిపడ్డ వైర్..

### నివసించే గృహాలపై 11 కెవి లైన్ వైర్లు తొలగించాలని గ్రామస్తుల డిమాండ్..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 18 :** నర్సాపూర్ మండలంలోని ఆవంచ గ్రామంలో హనుమాన్ టెంపుల్ నుండి దుర్గమ్మ గడ్డ వరకు 11 కెవి లైన్ ఇళ్లపై నుండి ఉండడంతో ఆ ఇంట్లో నివసిస్తున్న ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనతో బిక్కు బిక్కు మంటూ బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఇండ్లపై నుండి ఉన్న 11 కెవి వైర్ ఒకేసారి పెద్ద శబ్దాలతో తెగి కింద పడింది. నిత్యం అక్కడ జనం గుమి గుడి ఉంటారు. కానీ ఆ సమయంలో జనం లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. ఇలాంటి ప్రమాదమైన 11 కెవి లైన్ వెంటనే గ్రామంలో మధ్యలో, ఇండ్లపై ఉన్న లైన్ ను ఉన్నత అధికారులకు వెంటనే స్పందించి11కెవి లైన్ ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.







# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

## రక్త దానశిభిరం ,అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** డా. పద్మశ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని సోనీ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం , అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్ర ఇంచార్జి జెట్టి కుసుమ కుమార్, పీసిసి ప్రధాన కార్యదర్శి , శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, యంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కమ్మ సంఘాల సమాఖ్య సలహాదారులు కలగర శ్రీనివాసరావు, అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, వినోద్ రావు, మాజీ కార్పొరేటర్ యం భానుప్రసాద్, వురిటి వెంకట్ రావు, నల్ల సంజీవరెడ్డి, నడిమిటి కృష్ణ, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొని యన్ టి ఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యన్ టి ఆర్ అభిమానులు పాల్గొని ఉత్సాహంగా 101 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1500 మంది అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీరంగంలో సమాజ నిర్మాణానికి దోహదపడే సినిమాల ద్వారా, రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులు, బి సిల కి రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన తీరు బృహత్కరమైన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, మధు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద రావు, సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పెట్టుగల్ల లింగస్వామి

**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి18:**గట్టుపల్ మండలం వెల్మకన్నె.గ్రామం. కాశవారిగూడెం కి.చెందిన షేక్ లతీఫ్.పురుగుల మందు తాగి మరణించాడు.మరణ వార్త తెలుసుకొని మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన పెట్టుగల్ల.లింగస్వామి.ఈ.కార్యక్రమంలో.వార్డ్ మెంబర్ షేక్ కరీం, బీఆర్ఎస్.పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు.రుద్రగోని,వెంకటేశం మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనపల్లి సత్తయ్య భీమనపల్లి అచ్చయ్య షేక్ గలాబ్ షేక్ హుస్సేన్ దోటి కుమార్ తదిపర్లు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ఇండియన్ గ్యాస్ వారి సేవలు సద్వినియోగం చేసుకోండి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చౌటుప్పల్ ఇండియన్ గ్యాస్ వారు మన గ్రామానికి విచ్చేసి తేదీ19-01-2026 రోజున ఉదయం 7 గంటల నుండి ఇంటింటికి తిరుగుతూ... 240 /=కట్టుకొని ఐదు సంవత్సరాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. కావున ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాము.

## ఎస్ఐఎస్ఎఫ్--2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఈనెల 19న ప్రారంభానికి సిద్ధమైన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 18 :**దక్షిణ భారతదేశంలో విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించ నున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్)2026 కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.ఈనెల 19 నుంచి 23 వరకు రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆమెవెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి ఎంపికైన 210 నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల శాస్త్రవేత్తలు తమ ప్రతిభను చాటిచెప్పేలా 210 ఎగ్జిబిట్స్ తో పాటు ఎన్ జి ఓల ద్వారా 40సైన్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లుపేర్కొన్నారు. నూతన ఆలోచనలు, పరిశోధనలతో రూపొందిన ఈఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికత ్కు చేయూతనిస్తూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సైన్స్ ఫెయిర్‌ను జనవరి 19న (సోమవారం) ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు,ఉన్నత స్థాయి అధికారులు అధికారికంగా ప్రారంభిం చనున్నట్లు ఆమె తెలిపారు.సైన్స్ ఫెయిర్‌ను పకడ్బందీ ఏర్పాట్లతో, భద్రత, వసతులు, సందర్శకుల సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పించ నున్నట్లు వెల్లడించారు.సైన్స్ ఫెయిర్‌ను అధికా రులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, బాల మేధావులు, శాస్త్ర సాంకేతిక అభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా తిలకించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## చేసేది చాలా ఉంది చేయాల్సింది ఇంకా ఉంది

### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చండూర్ ప్రజలే నా ఆయుధం....



**ప్రభాత సూర్య చండూర్:** రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వారందరికీ సహకారం ఉంటుందని 33 కోట్ల రుణాలను కూడా సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే పంపిణీ చేస్తారని స్వయంగా మాట్లాడానని వారితో వారు కూడా చేనేత పట్ల నిబద్ధత ఉన్నారని తెలియజేశారు చండూరు మున్సిపాలిటీలో హైదరాబాద్ ఎలా అయితే ఉన్నదో ఆ విధంగా చండూరు ని అభివృద్ధి చేసి చూపిస్తానని వారు తెలియజేశారు నాంపల్లి రోడ్డు చండూరు రోడ్డు కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడితే స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడి పనులు అయ్యే విధంగా చేశానని మొదటగా చండూర్ కాంట్రాక్టర్ కి అభినందనలు తెలిపారు ప్రభాకర్ రెడ్డి స్వయంగా పనులు అన్నీ కూడా తానే చూసుకుంటూ అన్నివేళలా తానే పని చూసుకున్నాడని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు రుణపడి ఉంటానని వారి పేర్కొన్నారు



## శిల్పారామం లో సందర్శకులను అలరించిన భరతనాట్య ప్రదర్శనాలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతికభరతనాట్య ప్రదర్శనలో కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీమతి వైదేహి సుభాష్ శిశయ్ బృందం కుమారి ప్రాణ్యసాత్విక మరియు శ్రీ మణిప్రసాద్ తమ భరతనాట్య ప్రదర్శనలో సకలగణాధి, శివ పంచాక్షరీ, పదం తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కుమారి గరిమెళ్ళ నాగ లక్ష్మి సాహితి , ఆంగికం స్కూల్ అఫ్ డాన్స్ వారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, శ్లోకముల, శ్రీ విఘ్నారాజం భజే, రంగాపురం విహార, కళ్యాణ రామ , ఆండాళ్ కౌతం, గరుడ గమన, బృందావని తిల్లాన, నర్సింహా కౌతం శ్రీ రామ చంద్రునకు అంశాలను గరిమెళ్ళ నాగ లక్ష్మి సాహితి, వినూత్న, రుత్విక, ఆద్య, అక్షర భార్గవి, ఆరాధ్య, శశి, మోక్ష లు ప్రదర్శించి మెప్పించారు.

## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని సన్మానం చేసిన అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు జల్లా మధుసూదన్





**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు మెంబర్లకు శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు జల్లా మధుసూదన్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు అంజిరెడ్డి,4 వ వార్డు సురపెల్లి వెంకటేశం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి నూతనంగా ఏర్పడిన పాలకమండలి అహర్నిశలు కృషిచేసి నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అదేవిధంగా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,వార్డు మెంబర్లు,రుద్ర భాస్కర్,ఇమ్మడి నగేష్,తదితరులు,పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30 వర్ధంతి పురస్కరించుకొని ఆయన సమాధికి నివాళులర్పించిన మునుగోడు టిడిపి నాయకులు

**గట్టుప్పల్ ప్రభాత సూర్య జనవరి 18 :** ఎన్టీఆర్ గార్డెన్ దగ్గర స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి నీ పురస్కరించుకొని ఆయన సమాధి వద్దకు చేరుకొని పూలమాల వేసి నివాళిలు అర్పించడం జరిగింది అనంతరం ఎన్టీఆర్ గార్డెన్ వద్ద ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, అనాధలకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి రాగానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసినం మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సినిరంగ చరిత్రలో తెలుగు రాజకీయాలలో సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు .రాబోయే మున్సిపాలిటీ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీచేసి,జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోసుకొండ వెంకటేష్, నాంపల్లి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, పెట్టిగల్ల అంజయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు



## పబ్బు రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ జువ్వి నర్సింహ్మా



**చౌటుప్పల్.జనవరి 18. ప్రభాత సూర్య :** కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు చౌటుప్పల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పబ్బు రాజు గౌడ్ కు ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంత బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో స్నేహితుడిని చంపేసిన వలస కూలీ

**తలని చెట్టుకేసి కొట్టి, బండరాయితో మోది కిరాతకంగా చంపిన నిందితుడు**

**పోలీసుల ఎదుట నేరం అంగీకరించి లొంగిపోయిన నిందితుడు మహేశ్**

మెదక్ జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. కేవలం 22 రూపాయల బాకీ కోసం ఓ వ్యఅబశ్రీశ్రీక్తి తఅబశ్రీశ్రీనఅబశ్రీశ్రీ స్నేహితుడిని కిరాతకంగా హత్య చేశాడు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో పండుగ పూట జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మద్యం మత్తులో విచక్షణ కోల్పోవడం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యూపీకి చెందిన మహ్మద్ సిరాజ్, మహేశ్ కుమార్ వర్మ బతుకుదెరువు కోసం అనంతసాగర్ గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. ఆ సమయంలో గతంలో సిరాజ్ ఇవ్వాల్సిన రూ.22 బాకీ గురించి మహేశ్ ప్రస్తావించాడు. ఈ చిన్న విషయం కాస్తా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. మద్యం మత్తులో ఉన్న మహేశ్ తీవ్ర ఆగ్రహానికి గురై సిరాజ్‌పై దాడికి పాల్పడ్డాడు. సిరాజ్ తలను సమీపంలోని చెట్టుకు బలంగా కొట్టి, అనంతరం అక్కడే ఉన్న బండరాయితో తలపై మోదాడు. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలైన సిరాజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఇద్దరూ ప్రాణ స్నేహితుల్లా మెలిగేవారని, ఇంత చిన్న కారణానికి హత్య జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు మహేశ్ కుమార్ వర్మ తన నేరాన్ని అంగీకరించడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రూ.22 కోసం ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు జైలు పాలు కావడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.


# మేడారం జాతర స్పెషల్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం

- బస్సు చార్జీలను ఖరారు చేసిన ఆర్టీసీ
- హైదరాబాద్ నుంచి రూ.600 - రూ.1,110
- వరంగల్, హనుమకొండ నుంచి రూ.250 నుంచి రూ.500



మేడారం జాతరకు వెళ్లే మహిళలకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. జాతర సందర్భంగా ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు నడపనున్న విషయం తెలిసిందే. ఈ ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు శనివారం జాతర స్పెషల్ బస్సులకు టికెట్ ధరలను ఖరారు చేస్తూ ఆర్టీసీ ఓ ప్రకటన విడుదల చేసింది. వరంగల్?, హనుమకొండ, హైదరాబాద్? సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపింది. వరంగల్, హనుమకొండ నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో మేడారం జాతరకు వస్తారని అంచనా వేసిన అధికారులు.. అక్కడి నుంచి పెద్ద సంఖ్యలో బస్సులు నడపాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ నుంచి మేడారానికి టికెట్ ధర బస్సుల ఆధారంగా రూ.250 నుంచి రూ.500, హైదరాబాద్? నుంచి రూ.600 నుంచి రూ. 1,110 వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లకు 'మహాలక్ష్మి' పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు.

# రంగారెడ్డిని ఎంఐఎంకు ఇచ్చేస్తారా?: ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పాలనే ప్రయత్నం జరుగుతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై చేవెళ్ల బీజేపీ ఎంపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేసి.. ఆగం చేయకండి. ప్రజాభిప్రాయం లేకుండా మున్సిపల్ విభజన జరుగుతుంది అంటూ వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను చార్మినార్‌లో కలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పుతున్నారా?. పాతబస్తీలో నీళ్ల బిల్లులు, కరెంట్ బిల్లులు కడతారా?. కట్టని వారితో మా జిల్లా ప్రజలను ఎందుకు కలుపుతున్నారు?. మెజారిటీగా హిందూ ప్రజలున్న గ్రామాలను చార్మినార్‌లో కలపడం సరైంది కాదు. పాతబస్తీలో బిల్లుల ఎగవేత వల్ల వాటర్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లు నష్టాల పాలవుతున్నాయి. రంగారెడ్డి జిల్లాల గ్రామాలను చార్మినార్‌లో కలపడం వల్ల, ఆ జిల్లా ప్రజల బ్రతుకులు ఆగం అవుతాయి. మాకు గులాంలు కొట్టడం తెలీదు. గులాంలు కొట్టే బ్రతుకులు మావి కాదు. హైదరాబాద్‌కు ఆర్థిక వనరు రంగారెడ్డి. జిల్లా ఖజానా అంతా నాడు కేసీఆర్ ఫామ్ హౌస్‌కు తరలిపోయింది. నేడు ఎంఐఎం ఇలాకాలోకి పంపేందుకు ప్రయత్నం జరుగుతుంది. పన్నులు కట్టేవారిని, పన్నులు కట్టనివారితో కలపకండి. రంగారెడ్డి జిల్లాపై అనేక అపోహలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేయకండి. ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. ప్రజాభిప్రాయం తర్వాత నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## మౌని అమావాస్య పూజల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

- ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే తో చర్చించిన సర్పంచ్
- పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్
- ఆలయ అభివృద్ధికి సహకరిస్తా.. ఎమ్మెల్యే
- అన్నాబిషేకం నిర్వహించిన అర్చకులు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న శివస్వాములు,గ్రామస్థులు



**మునుగోడు, జనవరి 18(ప్రభాత సూర్య):** మౌని అమావాస్య సందర్భంగా శ్రీ శివరామ ఆలయములో ఉదయం వేకువ జామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు..తెల్లవారుజామున ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం ఆధ్వర్యములో స్వామి వారికి నిర్వహించిన అన్నాబిషేకం కార్యక్రమములో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,శివ స్వాములు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు..ఆలయ అభివృద్ధి గురించి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు..ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.దైవ చింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని అన్నారు...ప్రాచీన శివరామ ఆలయం చానా పవర్ ఫుల్ అని, కోరిన కోరికలు తీరుతాయన్నారు.ఆలయం అభివృద్ధికి తనవంతుగా సహకరిస్తామన్నారు..సర్పంచులు,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామస్థులు, పాల్గొన్నారు.



## వెంకన్న మీద ఒట్టేసి లక్కీ డ్రా పేరిట మోసం...

# కరాటే కల్యాణి ఫిర్యాదు

- రూ.399 కడితే ఫార్చ్యూనర్ కారు ఇస్తామంటూ ప్రచారం
- సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ప్రవీణ్, మహేందర్‌పై ఆరోపణలు
- హైదరాబాద్ పంజాగుట్ట పీఎస్‌లో ఐటీ చట్టం కింద కేసు నమోదు
- తిరుమల ప్రాంగణంలో ప్రచారం చేశారని ఫిర్యాదులో వెల్లడి



తిరుమల శ్రీవారి సన్నిధి సాక్షిగా కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు భారీ మోసానికి పాల్పడుతున్నారంటూ బీజేపీ నాయకురాలు, నటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్కీ డ్రా పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే, ప్రవీణ్ కాస, సిద్ధమోని మహేందర్ అనే ఇద్దరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఈ మోసానికి పాల్పడుతున్నారని కరాటే కల్యాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేవలం ?399 చెల్లిస్తే లక్కీ డ్రాలో ఫార్చ్యూనర్ కారు, ఐఫోన్, టీవీ, బైక్ వంటి ఖరీదైన బహుమతులు గెలుచుకోవచ్చని వీరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, అత్యంత పవిత్రమైన తిరుమల ఆలయ ప్రాంగణాన్ని ఈ మోసపూరిత ప్రచారానికి వాడుకున్నారని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లక్కీ డ్రా ద్వారా ఇప్పటికే నిందితులు ప్రజల నుంచి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. కరాటే కల్యాణి ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై ఐటీ చట్టం 2008లోని సెక్షన్ 318(4), సెక్షన్ 66 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# ప్రియురాలి కోసం భార్యను చంపి..

**కుమార్తె, కుమారుడు**

**నాన్న ఇంత దారుణానికి పాల్పడతాడనుకోలేదు**

**హత్య వెనుక పలువురి ప్రమేయం ఉందని అనుమానం**

**విలేకరులతో మృతురాలి కుమార్తె, కుమారుడు**

కృష్ణా జిల్లా: తల్లిని తమ తండ్రి చంపటం జీర్ణించుకోలేక పోతున్నామని, తమ తండ్రికి కచ్చితంగా శిక్ష పడాలని మృతురాలు రేణుకాదేవి కుమార్తె, కుమారుడు ముక్కామల తేజశ్రీ, ముక్కామల నాగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పోరంకిలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ తండ్రి ముక్కామల ప్రసాద్ చౌదరి ఆకునూరు ఝాన్సీతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, తమ తల్లి అడ్డుగా ఉందని పథకం ప్రకారం హత్య చేశారని తెలిపారు. తమ పట్ల తండ్రి కపటప్రేమ చూపాడని, తల్లి పేరున ఉన్న ఇంటిని నమ్మకంగా తన పేరున రాయించుకున్నాడని అన్నారు. తమ తండ్రి ఇంత దారుణానికి ఒడికడతాడని కలలో కూడా ఊహించలేదని తెలిపారు. సెల్‌ఫోన్ డేటా ఆధారంగానే తల్లి హత్య ఉదంతం వెలుగు చూసిందని అన్నారు. హత్య వెనుక పలువురు వ్యక్తుల ప్రమేయం ఉందని అనుమానాలు ఉన్నాయని దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేయాలని కోరారు. నన్ను కూడా చంపాలని చూశారు... తన తండ్రి ప్రసాద్‌చౌదరి, ఆయనతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఝాన్సీ తనను కూడా హత్య చేయాలని చూశారని మృతురాలి కుమారుడు నాగేష్ ఆరోపించారు.




# విజయవాడ హైవేపై యాక్సిడెంట్.. ఢీకొట్టిన మూడు కార్లు

నల్గొండ: హైదరాబాద్ -విజయవాడ నేషనల్ హైవేపై సినిమాస్టంట్‌ను తలపించే యాక్సిడెంట్ జరిగింది. మితిమీరిన వేగంతో వచ్చిన కార్లు ఒకదానికొకటి వరుసగా మూడుకార్లు ఢీకొన్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో మితిమీరిన వేగంతో వెళుతున్న ఓ కారు అక్కడ హైవే నెంబర్ 65 వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో దాని వెనుక వచ్చిన రెండు కార్లు వెనువెంటనే ఢీకొన్నాయి. దీంతో అందులో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. యాక్సిడెంట్‌తో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. మరోవైపు సంక్రాంతి సెలవులు ముగియడంతో పండగకు హైదరాబాద్ నుంచి ఊరెల్లిన ప్రజలు తిరుగుప్రయాణమయ్యారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# తుగ్లక్ పాలన చేస్తూ పేర్లు మారుస్తారా?: తలసాని ఫైర్

సికింద్రాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తుగ్లక్ పాలన చేస్తూ పేర్లు మార్పు చేస్తున్నారు అని ఆరోపించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు పోరాటం తప్పదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మొదట ర్యాలీకి అనుమతి ఇచ్చిన పోలీసులు రాత్రి 10.40కి అనుమతి రద్దు చేశారు. సికింద్రాబాద్ పేరు మార్చడం లేదని సీఎం చెబుతూనే మల్కాజిగిరి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. తుగ్లక్ పాలన చేస్తూ పేర్లు మార్పు చేస్తున్నారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు పోరాటం తప్పదు. నిన్న ఎన్ని విధాలు ప్రయత్నించినా వాళ్ళు ఫెయిల్ అయ్యారు మనం సక్సెస్ అయ్యాం. మొదటి వారంలో కోర్టు అనుమతితో వేలాది మందితో ర్యాలీ చేస్తాం. కలిసి వచ్చే పార్టీలు కలిసి రావాలని కోరాం. ర్యాలీకి మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదాలు. ఈసారి జరిగే ర్యాలీని ఎవరూ అడ్డుకోలేని విధంగా నిర్వహిస్తాం. మన రక్తంలోనే భయమన్న మాట లేదు.. కేసులకు భయపడేది లేదు అంటూ హెచ్చరించారు. కాగా, సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం బీఆర్ఎస్.. శనివారం పోరుబాట పట్టిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. మాజీ మంత్రి తలసాని ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారు. అయితే.. ఈ ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి పేరుతో ర్యాలీకి అనుమతి అడిగారని.. అయితే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం.



ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ ఫౌండర్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు కాంగ్రెస్ నాయకులు ధోటి వెంకటేష్ యాదవ్ కొండ్రెడ్డియాదయ్య తదితరులు పాల్గొన్నారు

# కొత్తగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ తరగతులు

### ఈనెల 19 నుంచి మార్చి 8 వరకు నిర్వహణ

### జడ్పీ సీఈవో మరియు డి పి ఓ జానకి రెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 18 :** జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఈనెల 19 నుంచి మార్చి 8వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈవో మరియు డి పి ఓ జానకి రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సర్పంచులను మొత్తం ఆరు బ్యాచ్‌లుగా విభజించి, ప్రతి బ్యాచ్‌కు 100 మంది సర్పంచులకు ఐదు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు సంగారెడ్డి పట్టణంలోని మహిళా ప్రాంగణంలో ఉన్న దుర్గాబాయి దేశ్ముఖ మహిళా శిశు వికాస కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పరిపాలన పరంగా వారి బాధ్యతలు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం--2018, గ్రామపంచాయతీ పరిపాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. షెడ్యూల్ మేరకు ఆయా తేదీలలో సంబంధిత గ్రామపంచాయతీల సర్పంచులు తప్పనిసరిగా సంగారెడ్డి లోని దుర్గాబాయి దేశ్ముక్ మహిళా శిశు వికాస కేంద్రంలో జరిగే శిక్షణ తరగతులకు హాజరు కావాలని జానకి రెడ్డి కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సేవకులను గెలిపించాలి



**మిర్యాలగూడ, ప్రభాత సూర్య:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే ప్రజా సేవకులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కారం బాధ్యతగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే ఓటర్లను ప్రలోభాలను పెట్టి డబ్బు, మద్యంతో మభ్యపెట్టి ప్రజలను మరిచిపోతారని అలాంటి వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు చాలా విలువైందని, అన్ని రకాలుగా పరిశీలించి సరైన అభ్యర్థిగా ఓటు వేస్తే వార్డుల్లో మంచి పాలన నడుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మోసం చేసేందుకు కొన్ని పార్టీలు ఇందిరమ్మ ఇండ్ల పేరిట దరఖాస్తులను పంపిణి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా కేవలం మిర్యాలగూడలో దరఖాస్తులను స్వీకరించి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా పంపిణి చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు విడుదల చేసిన ఓటరు జాబితా, రిజర్వేషన్ శాస్త్రీయ పద్ధతిలో లేదని చెప్పారు. సమగ్రంగా విచారణ జరిపి ఓటరు జాబితాను సవరించి పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ ఎన్నికల్లో కలిసొచ్చే వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయ భావాలు కలిగిన వారికి మద్దతు ఇస్తామన్నారు. బలం ఉన్న అన్ని చోట సీపీఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంచంద్రు, సాంబా నాయక్, సత్యనారాయణ రావు, శ్రీను, వాడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి ప్రభుత్వం పదవిలో ఉండి కొట్లాడితే అభివృద్ధికి నిధులు ఇవ్వలేదు

### ఒక్క రాజీనామా తో ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరకి వచ్చింది

### నా రాజీనామా ఫలితమే చండూరు లో అభివృద్ధి పనులు

### అభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత, నన్ను గెలిపించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎక్కడివరకైనా వెళ్తా

### చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**చండూరు, జనవరి 18(ప్రభాత సూర్య):** చండూరు మున్సిపాలిటీలో 30 కోట్ల వ్యయంతో నిర్మించిన మెయిన్ రోడ్డు( సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు) అభివృద్ధి పనులతో పాటు సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం వచ్చింది నా రాజీనామా వల్లే అభివృద్ధి మునుగోడు ప్రజలు నాపై నమ్మకం తో నన్ను గెలిపించారు. పదవి లో ఉండి కొట్లాడితే అభివృద్ధి కి నిధులు ఇవ్వలేదు. ఒక్క రాజీనామా తో ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరకి వచ్చింది. 2018 ఎన్నికల్లో మొదటసారి నన్ను అసెంబ్లీ పంపించారో అప్పటి నుండి మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం పాటు పడుతున్న మునుగోడు ప్రజలతో నాకు అవినాభావ సంబంధం వుంది. చండూర్ చరిత్రలో నిలిచిపోయే రోడ్డు ఇది. 100 పడకల అస్పుపత్రి కట్టిస్తాం. చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి ఇంకా చేయాల్సి వుంది. ఇంకా మూడు సంవత్సరాల కాలం వుంది. చేయాల్సిన అభివృద్ధి చాలా వుంది. హైదరాబాద్ తరహాలో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాను. కాంట్రాక్టర్ బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు లేవు, మునుగోడు బిల్లులు ఇచ్చి అభివృద్ధి కి సహకరించాలని ముఖ్యమంత్రి చెప్పాను. నాకు పదవి మీద వ్యామోహం లేదు,

ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తాను ఇంకా మూడేళ్ళ సమయం వుంది మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం.

# తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర ‘ ఎన్టీఆర్ ‘



### తరాలు మారినా వన్నె తగ్గని తెలుగు తేజం

### మహానుభావుడి అడుగుజాడల్లో పయణిద్దాం

### నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన నల్లమోతు సిద్దార్థ



**మిర్యాలగూడ/ ప్రభాత సూర్య:** తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానుభావుడు, దివంగత నేత నందమూరి తారకరామారావు(ఎన్టీఆర్ )అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అభివర్ణించారు. తరాలు మారినా వన్నె తగ్గని తెలుగు తేజం ఎన్టీఆర్ సొంతమని కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ జడ్పీ చైర్మన్ సీడీ రవి కుమార్ తో కలిసి నల్లమోతు సిద్దార్థ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. పౌరాణిక చిత్రాల్లో ఎన్టీఆర్ చేసిన అమరపాత్రలు వెండి తెరను దాటి సామూహిక సాంస్కృతిక చైతన్యంలో భాగమయ్యాయని అన్నారు. 1950 నుంచి 1992 మధ్య కాలంలో తెలుగు సినిమాకు తిరుగులేని నంబర్ వన్ హీరోగా ఆయన ఎదిగారని అన్నారు. ఎన్టీఆర్ సినిమా ప్రభావం అంత గొప్పగా ఉండడంతో అప్పటి కంచి పీఠాధిపతి ఆయనకు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ బిరుదును ప్రసాదించారు. సినిమా లేదా రాజకీయ చరిత్రలో ఎన్టీఆర్ సాధించిన ఘనతకు సాటిలేదని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. తెలుగు ప్రజలకు సేవ చేయాలనే ఉక్కు సంకల్పంతో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) పేరుతో కొత్త రాజకీయ పార్టీని ఎన్టీఆర్ స్థాపించారని అన్నారు. 1983లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సారథిగా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. దశాబ్దాలుగా అడ్డంకి లేకుండా పాలన సాగించిన కాంగ్రెస్ పార్టీని ఓడించి కొత్త ట్రెండ్ సెట్ చేసిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన ‘అన్న’ ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు అని, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు అని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇండ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని అన్నారు. ఆయన వేసిన బాట నిత్య అనుసరణీయమని తెలిపారు. అనంతరం పట్టణంలోని జ్యోతి ఆస్పత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని నల్లమోతు సిద్దార్థ రక్తదానం చేసారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, జెర్రిపోతుల రాములు గౌడ్, పరిమి రామావతారం,వింజం శ్రీధర్, కునాల గోపాల కృష్ణ, తిరందాస్ విష్ణు, తుమ్మల ఫణి కుమార్, నల్లగంతుల నాగభూషణం, పాతూరి గౌతం, అన్నపర్తి గంగాధర్, మొండికత్తి లింగన్న,సత్యనారాయణ చారి, హరిబాబు,చిన్నం రమేష్ బాబు, సురేష్, క్రాంతి,ఉమామహేశ్వర్, ఇండ్ల గణేష్,శివాజీ,పాతూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఖమ్మం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ వడ్డేం విజయ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు పరిధిలో వివిధ మండలాల్లో వివిధ గ్రామాల్లో పలుచోట్ల ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సినీ నట సర్వభౌముడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషిచేసిన అపర భగీరథుడు 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకొని అప్పటినుండి మొదలు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి సుపరిపాలన సాగించిన వారు ప్రపంచ దేశాలకు తెలుగు రాష్ట్రాలను తెలుగును పరిచయం చేసిన మహానుభావుడని వారు రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నాయకులు ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్ లలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు వెళ్లి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు గుత్తా సీతయ్య వనమా వాసు కొండబాల కరుణాకర్ మల్లెంపాటి అప్పారావు ప్యారిస్ వెంకన్న వాసిరెడ్డి భాస్కరరావు మంద వెంకట నారాయణ కూచిపూడి జై కన్నెటీ పృథ్వీ గుండపిన్ని నాగేశ్వరరావు పెనుగొండ ఉపేందర్ నల్లమల శ్రీనివాస్ నున్నా నవీన్ చుండూరు రాజేశ్వరి మందపల్లి రజిని పాలడుగు కృష్ణ ప్రసాద్ నాగార్జున శ్రీను తాడిశెట్టి స్వాతి మేకల సత్యవతి కామ అనిత మంగమ్మ లావణ్య ఝాన్సీ సంపత్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్



**2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి వైసీపీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో అంతా తామేనని.. ముందుండి నడిచిన నేతలంతా సైలెంట్ అయిపోయారు. మాజీ మంత్రులు, కీలక పదవులు చేపట్టిన నేతలు..ఓడిపోగానే సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. చాలా నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లు కూడా లేని పరిస్థితి. ఇప్పుడిప్పుడే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించడం..ఇంచార్జ్‌లు యాక్టీవ్‌గా లేని నియోజకవర్గాల్లో మరొకరికి బాధ్యతలు అప్పగించడం వంటి డెసిషన్ తీసుకుంటున్నారు వైసీపీ అధినేత జగన్. ఈ క్రమంలో పార్టీ యాక్టివిటీ..ముందుండి నడిపించే నాయకులు లేక జిల్లాల్లో క్యాడర్ నిరాశలో ఉందన్నది వైసీపీ వర్గాల టాక్.**

# వైసీపీలో కోల్డ్ వార్...

చాలా నియోజకవర్గాల్లో వైసీపీ క్యాడర్, లీడర్లు సైలెంట్ మోడ్‌లోనే ఉన్న పరిస్థితి. కానీ కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు..ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా అదే నియోజకవర్గంలో కంటిన్యూ అయ్యేందుకు మరికొందరు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీలో వర్గ విభేదాలు పీక్‌కు చేరాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ ఎంపీ బుట్టా రేణుక మరోవైపు యువ నాయకుడు రాజీవ్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కుతుంది. ఎవరికి వారు బల ప్రదర్శనలు చేయడం, పార్టీ లైనుకు భిన్నంగా పోటాపోటీగా కార్యక్రమాలు చేయడం చర్చకు దారితీస్తోంది. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసీపీలో విభేదాలు హీటెక్కాయి. బుట్టా రేణుక వర్గం ఒక కార్యక్రమం చేపట్టగా, రాజీవ్ రెడ్డి వర్గం మరోలా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నాయి. పార్టీ నేతలంతా కలిసి కోటి సంతకాలు సేకరణ పూర్తి చేయాలని వైసీపీ అధినేత జగన్ భావించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలోనూ చెప్పుకొచ్చారు. కానీ ఆ పరిస్థితి కనిపించలేదు. ఇతర చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా.. ఎమ్మిగనూరులో మాత్రం బుట్టా రేణుక వర్సెస్ రాజీవ్ రెడ్డి వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయింది. బలమైన రెడ్డి సామాజిక వర్గం అంతా తనవైపే ఉందని రాజీవ్ రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా జగన్ చెప్పిందే తాను చేస్తున్నానని బుట్టా రేణుక వాదిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ విభేదాలు పెట్టుకొని పార్టీలో చీలికలు తెస్తున్నారని క్యాడర్ రగిలిపోతోందట. ఎవరి తరఫున మాట్లాడితే ఎవరికీ కోపం వస్తుందో..ఏ నేతకు మద్దతు తెలిపితే ఎవరికి కోసం వస్తుందోనన్న డైలమా కార్యకర్తల్లో నెలకొందట. ఇటు బుట్టా, అటు రాజీవ్‌రెడ్డి వర్గాలు ఆర్థికంగా బలంగా ఉండడం, రెండు వర్గాలకు అంతో ఇంతో ప్రజాబలం ఉండటంతో ఎవరినీ కాదనలేని పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఉందట. ఎమ్మిగనూరులో పరిణామాలను పార్టీ అధిష్టానం సీరియస్ తీసుకోకపోవడానికి ఇదే కారణమంటున్నారు. టికెట్ ఫైటే కాదు..ప్రజల్లోకి వెళ్లేప్పుడు కూడా ఎవరికి వారుగా వెళ్లడం ఎవరికి వారుగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి క్యాడర్‌లో ఆందోళనకు దారితీస్తున్నాయట. 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచి బుట్టా రేణుక పోటీ చేశారు. ఆ తర్వాత వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఏడాదిన్నరగా కొనసాగుతూ వచ్చారు. అయితే బుట్టా రేణుక రాజకీయ ఎదుగుదల..మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, ఆయన వర్గీయులకు మింగుడు పడటం లేదట. ఎలాగైనా ఆమెను ఎమ్మిగనూరు నుంచి పంపించాలని పట్టుబట్టి..ఇప్పటికే బుట్టా రేణుకను ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జ్ పదవి నుంచి తప్పించారు. ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనుమడు రాజీవ్‌రెడ్డిని వైసీపీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా..పార్లమెంటు సమన్వయ కర్తగా బుట్టా రేణుక ఎమ్మిగనూరులో తన వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారట. ఇలా రెండు వర్గాలు ఎవరికి వారే బల ప్రదర్శనకు దిగుతుండటంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయట. వర్గపోరుకు వైసీపీ అధిష్టానం ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

**భా**రతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవువతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు.




ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మూలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి. ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు.

## టీడీపీ నేతల్లో ఆనందం లేదెందుకంటే

తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ ఎన్నికల హీట్ మొదలయింది. వచ్చే ఏడాది నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. అందులో వైసీపీకి చెందిన మూడు, టీడీపీకి చెందిన ఒక స్థానం ఖాళీ అవుతుంది. టీడీపీకి చెందిన సానా సతీష్ తో పాటు వైసీపికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు పరిమళ్ నత్వానీ పదవీ కాలం పూర్తి కావస్తుంది. అయితే ఇదే ఇప్పుడు టీడీపీ అధిష్టానికి తలనొప్పిగా మారింది. టీడీపీకి చెందిన సానా సతీష్ కు మరోసారి రెన్యువల్ చేయాల్సి ఉంటుంది. ఆయన పూర్తి కాలం పదవిలో లేకపోవడంతో మరొక అవకాశం ఇవ్వాలని ఇప్పటికే నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆ ఒక్కటీ మాత్రం సానా సతీష్ కు తిరిగి దక్కనుంది. ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఖచ్చితంగా కూటమి గెలుచుకుంటుంది. అందుకే ఈ సారి ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉందని సమాచారం. ఇక మిగిలేది మూడు మాత్రమే. ఈ మూడింటిలో టీడీపీకి దక్కేది ఒక్కటేనని తెలుస్తోంది. ఎందుకంటే పరిమళ్ నత్వానీ స్థానంలో బీజేపీ నేత ఒకరిని పోటీకి దింపేందుకు ఇప్పటికే ఒప్పందం కుదిరినట్లు సమాచారం. రాష్ట్రంలో బీజేపీ నేతకు ఈ అవకాశం ఇస్తారా? లేక జాతీయ స్థాయిలో మరొకరికి ఇస్తారా? అన్నది మత్రం తేలకపోయినా మూడింటిలో ఒక్కటి మాత్రం కమలం ఖాతాలో పడుతుంది. చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల ఢిల్లీ పర్యటనలో వచ్చే ఏడాది ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో మిత్రపక్షమైన బీజేపీకి ఇస్తామని చెప్పి వచ్చినట్లు కూడా హస్తిన నుంచి వినిపిస్తున్న టాక్. ఇక మరొకటి జనసేనకు ఖచ్చితంగా ఈ సారి రాజ్యసభ అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో అవకాశం కలగలేదు. అయితే ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఒకటి ఇస్తామని చంద్రబాబు పవన్ కల్యాణ్ కు ఎప్పుడో మాట ఇచ్చినట్లు అంటున్నారు. జనసేన నుంచి అభ్యర్థి ముందుగానే ఖరారయినట్లు తెలుస్తోంది. లింగమనేని రమేష్ ను జనసేన నుంచి పోటీ చేయించి రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు. చంద్రబాబు కూడా ఇందుకు అంగీకరించడంతో అది జనసేన ఖాతాలో పడినట్లే మిగిలిన ఒక్క సీటు కోసం పార్టీలో తీవ్రమైన పోటీ ఉంది.

# కేసీఆర్ ను నమ్మేదెలా

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మళ్లీ యాక్టివ్ కానున్నారన్నది ఆ పార్టీ నేతలకే నమ్మకం కలగడం లేదు. ఎందుకంటే పార్టీ ఆవిర్భావ సభలో వరంగల్ లో ఇక జనంలోనే ఉంటానని చెప్పిన కేసీఆర్ నిన్నటి వరకూ బయటకు రాలేదు. ఇప్పుడు మరోసారి వచ్చి ఇదిగో వస్తున్నానంటే నమ్మడానికి పార్టీ నేతలు కానీ, కార్యకర్తలు కాని మానసికంగా సిద్ధంగా లేరు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వరంగల్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో కూడా ఇలాగే ప్రకటన చేశారు. కానీ ఆవిర్భావ దినోత్సవాలు జరిగి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఫామ్ హౌస్ గడప దాటలేదు. వరంగల్ సభలో కూడా ఆవేశంగా ప్రకటించిన కేసీఆర్ తర్వాత అయితా పయితా లేరు. అదే విషయాన్ని ఇప్పుడు కార్యకర్తలు గుర్తుకు తెస్తున్నారు. దాదాపు చాలా రోజుల తర్వాత తెలంగాణ భవన్ కు వచ్చిన కేసీఆర్ పార్టీ నేతల సమావేశంలో ఆవేశంగా మాట్లాడారు. నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ఆదేశించారు. అయితే ఈ మూడు సభలకు కేసీఆర్ హాజరవుతారా? లేదా? అన్నది ఇప్పటికీ అందరికీ అనుమానమే. కానీ తాను వస్తానని చెప్పి అన్ని ఏర్పాట్లు చేయమంటారు. కానీ వచ్చేంత వరకూ నమ్మకం లేదన్నది బీఆర్ఎస్ నేతల నుంచి వినిపిస్తున్న మాట. అయితే ఇక కేసీఆర్ బయటకు రాకపోతే అసలుకే ఎసరు తప్పదన్న భయం నేతల్లో ఇప్పటికే నెలకొని ఉంది. ఇప్పటికే అన్ని ఎన్నికల్లో ఓటమి పాలయిన బీఆర్ఎస్ ఇక కేసీఆర్ బయటకు రాకపోతే మరింత క్యాడర్ నీరుగారిపోతుందని తెలుసు. బీఆర్ఎస్ వర స ఓటములతో పాటు కుమార్తె కల్వకుంట్ల కవిత ఇప్పటికే యాత్ర పేరిట జనంలోకి వెళుతున్నారు. సామాజికయాత్ర పేరుతో తెలంగాణలో పర్యటిస్తూ పార్టీ నేతలపైనే విమర్శలు చేయడాన్ని కనీసం కేసీఆర్ ఖండించకపోవడం కూడా విమర్శలకు దారి తీస్తుంది. శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలయి రెండేళ్లు దాటుతున్నప్పటికీ పార్టీ అధినేత కేసీఆర్ కార్యకర్తలను కలిసేందుకు ఇష్టపడకపోవడం కూడా పార్టీపై ఎఫెక్ట్ పడనుందని చెబుతున్నారు. కేసీఆర్ ఫాం హౌస్ వదిలి జనంలోకి రావాలని క్యాడర్ కోరుకుంటున్నారు. కానీ కేసీఆర్ ను చూస్తుంటే ఇప్పట్లో కదిలేలా కనిపించడం లేదు. మరి కేసీఆర్ మీడియా సమావేశంలో చెప్పినట్లు బయటకు వస్తారా? రారా? అన్న చర్చ పార్టీలో జరుగుతుంది. పొన్నం కౌంటర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీడియా సమావేశంలో కూర్చుని తోలు తీస్తామంటే ఊరుకోబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే డీపీఆర్ వెనక్కు వచ్చిందని అన్నారు. నిజంగా నీటి పారుదల శాఖపై చర్చించాలంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలని



కోరారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై చర్చించడానికి తాము కూడా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ప్రజలు మీ తోలు తీసినా మీలో మార్పు రాలేదన్నారు. కేసీఆర్ పాతపురాణాన్ని వల్లె వేశారన్నారు. దద్దమ్మ పాలన చేసింది తాము కాదని,మీరేనని పొన్నం ప్రభాకర్ అన్నారు. మీ హయాంలో డీపీఆర్ వెనక్కు వచ్చినప్పుడు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. జగన్, మోదీతో అంటకాగినప్పుడు ఏమయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఇప్పటికే మీ బిడ్డ కవిత నీ తోలు తీస్తుందని మండి పడ్డారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.